ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.14.04.2025 సమయం.13.10 గంటలు

-ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమల్లోకి తీసుకు వస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది.
2. భారత రత్న, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, రాష్ట్ర ప్రజలు ఈ రోజు ఆయనకు ఘనంగా నివాళి అర్పిస్తున్నారు.
3. రాష్ట్రంలో ఈ రోజు నుంచి నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి రానుంది.
4. వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలిపింది.

--------------------

**SC వర్గీకరణ**

SC వర్గీకరణ, సవరించిన రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రోజుతో SC వర్గీకరణ అమలులోకి వచ్చింది. ఇటీవల్ శాసనసభ, శాసన మండలి ఆమోదించిన సంబంధిత బిల్లుకు గవర్నర్ ఆమోదం లభించటంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో 56 SC ఎస్సీ

కులాలను మూడు గ్రూపులు, అనగా A, B, C, గా విభజించి రిజర్వేషన్లను అమలు చేస్తుంది. గ్రూప్ A కు ఒక శాతం, గ్రూప్ B కి 9 శాతం, గ్రూప్ C కి 5 శాతం చొప్పున మొత్తం 15 శాతం రిజర్వేషన్ అమలు అవుతుంది. నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హైదరాబాద్ సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలో నియామకాల నోటిఫికేశన్లలో వీలైనంత వేగంగా వర్గీకరణ కు అనుగుణంగా మార్పులు చేస్తామని చెప్పారు. మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్ కూడా వీడియా సమావేశంలో పాల్గొన్నారు.

**MSL**

----------------------------

**అంబేద్కర్ జయంతి**

భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, రాష్ట్ర ప్రజలు ఆయనకు ఘనంగా నివాళి అర్పిస్తున్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాల కోసం నిరంతరం శ్రమించిన Dr అంబేద్కర్, నవ భారత నిర్మాణానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. రాష్ట్ర గవర్నర్, జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు G కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు బాబా సాహెబ్ కు ఘనంగా నివాళులర్పించారు.

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు

పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, పార్లమెంటు సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు.

ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

BJP రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాజ్య సభ సభ్యులు Dr లక్ష్మణ్ సహా పలువురు పార్టీ నాయకులు బైక్ ర్యాలీగా Dr అబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ఆయనకు నివాళి అర్పించారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ నిర్ణయం మేరకు ఈ నెల 22 తేదీ వరకు Dr అంబేద్కర్ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో లభించిన హక్కుల వెనుక Dr అంబేద్కర్ మేధస్సు, త్యాగం, దూరదృష్టి ఉన్నాయన్నారు. Dr అంబేడ్కర్ నిత్య స్మరణీయుడని చెప్పారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పతాకం Dr అంబేడ్కర్ అని బండి సంజయ్ అన్నారు.

Dr BR అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ రోజు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఆయనకు ఘనంగా నివాళి అర్పించింది. ఈసందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో  కేంద్రం అధిపతి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ హరిసింగ్, కార్యక్రమ విభాగ అధిపతి సుంకసారి రమేష్, ప్రాంతీయ వార్తా విభాగ అధిపతి M S మహేష్ పలువురు సీనియర్ అధికారులు, సిబ్బంది బాబాసాహెబ్ సిద్దాంతాలను, సేవలను స్మరించుకుని ఆయనకు నివాళి అర్పించారు.

**(MSL)**

---------------

**అంబేద్కర్ యాడ్**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాల సాధన దిశగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాలే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి రోజే  ఎస్సీ వర్గీకరణ కల సంపూర్ణంగా నెరవేరుతుండడం సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపారు.

భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 జయంతి వేడుకల సందర్భంగా వరంగల్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి  దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పూలమాల వేసి నివాళులర్పించారు.

దేశంలో ఎలాంటి తారతమ్యం లేకుండా ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించారని డాక్టర్.బీ ఆర్ అంబెడ్కర్‌ను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి కొనియాడారు.

ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాల కోసం నిరంతరం శ్రమించిన  Dr అంబేద్కర్ సేవలు మరువలేనివని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.

**పీటీసీ/వనపర్తి, జగిత్యాల,సంగారెడ్డి,వరంగల్**

---------------

**అగ్నిమాపక వారోత్సవాలు**

తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక వారోత్సవాలు ఈ రోజు ప్రారంభమయ్యాయి. ఈ రోజు నుంచి 20వ తేదీ వరకు ఇవి జరుగుతాయి. హైదరాబాద్‌లోని అగ్నిమాపక శిక్షణా కేంద్రంలో నిర్వహించిన వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ కేంద్రంలో అగ్నిమాపక అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. వారోత్సవాల సందర్భంగా అగ్ని ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**డెస్క్**

---------------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------------

**భూభారతి**

రాష్ట్రంలో ఈ రోజు నుంచి నూతన రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి రానుంది. ఈ రోజు సాయంత్రం హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తారు. ఆర్వోఆర్ – 2020 స్థానంలో ఈ భూభారతి చట్టం అమల్లోకి రానుంది. రాష్ట్రంలో భూసమస్యలను పరిష్కరించడంతో పాటు, లావాదేవీల సమాచారాన్ని రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందించేందుకు భూ భారతి పోర్టల్ ను రూపొందించారు. తొలుత ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేస్తారు. వాటిలో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తారు. పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైన తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలో సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తారు. ప్రజల సందేహాలు, సూచలను స్వీకరించి పోర్టల్ ను ఎప్పటికప్పుడు మార్పులు చేస్తారు.

డెస్క్

------------------------

**శ్రీధర్ బాబు**

రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజల సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని  రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి మంథనిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఆ మహనీయుడి ఆలోచన విధానం మేరకు పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తి కాపాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం అందించడమే తమ ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్ ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశం తమ ప్రభుత్వం పూర్తి చేసిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో మొట్టమొదటిసారిగా రాజ్యాంగ స్ఫూర్తితో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టామని అన్నారు.

**పీటీసీ/పెద్దపల్లి**

---------------------------

**వాతావరణం**

వచ్చే 24 గంటల్లో రాష్ట్రంలో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ విభాగం తెలిపింది. అదేవిధంగా వచ్చే మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ వడగాడ్పులు వీయవచ్చు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**పీఎస్**

-------------------

**పోషణ పక్షం**

పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా పోషకాహార లోపంతో ఉన్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తున్నామని ఖమ్మం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి లెనినా స్వర్ణలత తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను మా ఆకాశవాణి ప్రతినిధి హరికృష్ణకి తెలుపుతూ..

**---------- బైట్: లెనినా స్వర్ణలత ----------**

**PTC-B.KGM**

------------------------

**స్వశక్తి సంఘాలు**

ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా పొదుపు దినోత్సవాన్ని జరుపుకొంటున్నారు. మహిళల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కేంద్రీకృత పొదుపు పథకాల గురించి అవగాహన కల్పిస్తారు. ఆర్థిక స్వావలంబన సాధించడంలో జగిత్యాల జిల్లాలోని స్వశక్తి సంఘాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

**పీటీసీ జగిత్యాల**

-----------------------

**టెట్ దరఖాస్తులు**

మొదటి విడత ఉపాధ్యాయ అర్హత పరీక్ష – టెట్‌కు రేపటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నెల 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. SGT ఉద్యోగాలకు అర్హత పొందేందుకు పేపర్ -1, స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలకు అర్హత సాధించేందుకు పేపర్ 2 పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. జూన్ 15 నుంచి 30 వరకు ఆన్లైన్ పద్ధతిలో పరీక్ష నిర్వహిస్తారు.

**డెస్క్**

------------------------------

**ఆసిఫాబాద్ జిల్లా**

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధర్వంలో ఆసిఫాబాద్ జిల్లాలో రాష్ట్ర కన్వీనర్ బూర్స పోచయ్య ఆధ్వర్యంలో జోడేఘాట్‌లో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్ రావు, పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆత్రం భుజంగరావు తదితరులు హాజరయ్యారు.

**పీటీసీ/ఆసిఫాబాద్**

-----------------------------